
JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
# ప్రభాత జయభేరి
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
మేడ్చల్ - మల్కాజిగిరి । బుధవారం 08-10-2025
Medchal - Malkajgiri । Wednesday 08-10-2025
jayabherinews
సంపుటి : 02 । సంచిక : 132 । పేజీలు : 8 । వెల : 5
Vol. 02 । Issue 132 । Pages : 8 । ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com


## 25 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రధాని మోదీ



**జయభేరి, న్యూఢిల్లీ అక్టోబర్ 7:**

ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ తన రాజకీయ జీవితంలో కీలక మైలురాయి అందుకున్నారు. ప్రభుత్వాధినేతగా ఆయన 25 ఏళ్లు పూర్తి చేసుకున్నారు. ఓ ప్రభుత్వానికి అధినేత హోదాలో ఆయన 25 ఏళ్లుగా సేవలు అందిస్తున్నారు. అక్టోబర్ 7, 2025 నాటికి తన పరిపాలన 25 ఏళ్లకు చేరుకున్నట్లు ప్రధాని మోదీ తన ఎక్స్ అకౌంట్‌లో పేర్కొన్నారు. ఇదే రోజున 2001లో గుజరాత్ సీఎంగా బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. దేశ ప్రజల జీవితాలను బలోపేతం చేసేందుకు, దేశ ఉజ్వల ప్రగతి కోసం ఆ నాటి నుంచి శ్రమిస్తున్నట్లు చెప్పారు.చాలా విపత్కర పరిస్థితుల్లో ఉన్న గుజరాత్‌కు తనను సీఎంగా చేశారని, ఆ బాధ్యతలను తనకు పార్టీ అప్పగించినట్లు గుర్తు చేశారు. భారీ భూకంపం, సూపర్ సైక్లోన్, వరుస కరవులతో సతమతం అవుతున్న గుజరాత్‌ను తన చేతుల్లో పెట్టారన్నారు. ఇక 2014 లోక్‌సభ ఎన్నికల తర్వాత ప్రధానిగా దేశానికి సేవ చేస్తున్నట్లు మోదీ తన ఎక్స్ అకౌంట్‌లో తెలిపారు. తన ట్వీట్స్‌లో వివిధ అనుభవాలను గుర్తు చేశారు.

## కొమురం భీమ్ కు ఎమ్మెల్సీ కవిత నివాళులు




**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 7:**

ఆదివాసీ యోధులు కొమురం భీమ్ వర్ధంతి నేపథ్యంలో ట్యాంక్ బండ్ పై ఆయన విగ్రహానికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పూలమాల వేసి నివాళులు అర్పించారు. కవిత మాట్లాడుతూ తెలంగాణ మన్నెం పులి, ఆదివాసీ బొబ్బిలి కొమురం భీమ్. తమ జాతి కోసం ఎలా పోరాటం చేయాలో దేశం మొత్తం తరతరాలు చెప్పుకునేలా గొప్ప పోరాటం చేసిన బిడ్డ కొమురం భీమ్ అని అన్నారు. కొంతమంది జననం చరిత్ర అయితే...కొంతమంది

...మిగతాది 2 లో

## బీహార్ ఎన్నికల్లో కేజ్రీవాల్ దూకుడు

- AAP దెబ్బ ఆ ప్రధాన పార్టీకేనా?




**జయభేరి, ఢిల్లీ :**

ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ, పంజాబ్‌లలో తమ ప్రభుత్వాలను ఏర్పాటు చేశారు. అదే ఊపులో దేశానికి కొత్త రాజకీయ భవిష్యత్తును తీసుకువస్తానని హామీ ఇచ్చారు. కానీ అనూహ్యంగా గత ఎన్నికల్లో ఢిల్లీలో ఓటమి పాలయ్యారు. కానీ పంజాబ్‌లో మాత్రం ఆయన ప్రజాదరణ చెక్కుచెదరకుండా ఉంది. గోవా, గుజరాత్‌లలో కూడా పార్టీ నెమ్మదిగా ఊపందుకుంది.

...మిగతాది 2 లో




# హిమాచల్ ప్రదేశ్‌లో ఘోర ప్రమాదం

హిమాచల్‌ప్రదేశ్‌లోని బిలాస్‌పూర్ జిల్లాలో మంగళవారం ఘోర ప్రమాదం జరిగింది. భారీ కొండచరియలు విరిగిపడి ఒక ప్రైవేట్ బస్సు శిథిలాల కింద పూర్తిగా కూరుకుపోయింది. ఈ దుర్ఘటనలో కనీసం 18 మంది మరణించారు. బస్సులో ప్రయాణిస్తున్న అనేకమంది ప్రయాణికులు ఇంకా శిథిలాల కింద చిక్కుకుపోయినట్లు అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాద సమయంలో బస్సులో 3035మంది ఉన్నట్లు సమాచారం. బిలాస్‌పూర్ జిల్లాలోని బల్లూ వంతెన సమీపంలో కొండచరియలు విరిగిపడడంతో భారీ రాళ్లు మట్టి పెళ్లలు బస్సుపై ఒక్కసారిగా పడ్డాయి. ఈ ఘటనలో ఇప్పటివరకు ముగ్గురిని, ఒక చిన్నారిని సహా నలుగురు ప్రయాణికులను రక్షించారు. బస్సులో 30 మందికి పైగా ప్రయాణికులు ఉన్నట్లు ప్రాథమిక సమాచారం. రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరంగా కొనసాగుతోంది.

- బస్సుపై విరిగిపడ్డ కొండచరియలు..
- 8 మంది మృతి
- సహాయక చర్యలు ముమ్మరం
- ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి సంతాపం
- ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు రంగంలోకి

**జయభేరి, హిమాచల్‌ప్రదేశ్ :**

ఈ ప్రమాదం గురించి తెలుసుకున్న వెంటనే స్థానిక పోలీసులు, ఫైర్ డిపార్ట్‌మెంట్, విపత్తు నిర్వహణ సంస్థ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. జేసీబీ యంత్రాల సాయంతో శిథిలాలను తొలగించే పనిని వేగవంతం చేశారు. బస్సు మారోటన్-కలావుల్ మార్గంలో ప్రయాణిస్తున్న సమయంలో ఈ విషాదం చోటుచేసుకుంది. ప్రమాద తీవ్రతకు బస్సు పైకప్పు పూర్తిగా ధ్వంసమైంది. ఈ ఘటనపై ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితులకు అన్ని విధాలా సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

**ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి సంతాపం**

ఈ ప్రమాదంలో ప్రాణనష్టం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు పీఎంఎన్‌ఆర్‌ఎఫ్ నుంచి రూ. 2 లక్షల పరిహారం ప్రకటించారు. గాయపడిన వారికి రూ. 50,000 ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. "హిమాచల్‌ప్రదేశ్ బిలాస్‌పూర్ జరిగిన దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. ఈ కష్టకాలంలో బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి" అని ప్రధాని ట్విట్టర్ (X) ద్వారా తెలియజేశారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా సైతం మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు.

**ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు రంగంలోకి**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయని, అవి సహాయక చర్యల్లో చురుగ్గా పాల్గొంటున్నాయని తెలిపారు. "కొండచరియలు విరిగిపడి బస్సు ప్రమాదం జరగడం తీవ్ర ఆవేదనకు గురిచేసింది. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రమాదంపై తాజా సమాచారం కోసం అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారు.

## పీడితుల గొంతు జస్టిస్ వి. గోపాల గౌడ

- పదవీ కాలం మొత్తం సామాన్యుల పక్షాన నిలచిన అసామాన్యుడు
- నాకు ఆయన స్ఫూర్తి ప్రదాతే కాదు మార్గనిర్దేశకుడు కూడా
- న్యాయపరమైన అంశాల్లో స్వతంత్రంగా ఆయన సేవలు అందించారు
- రాజ్యాంగ రక్షణ కూడా దేశ భక్తిగా భావించే ఆయన జీవితం స్ఫూర్తిదాయకం
- జస్టిస్ గోపాల గౌడ జన్మదినోత్సవ వేడుకల్లో భాగంగా మానవతావాది పుస్తకావిష్కరణ సభలో పాల్గొన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**జయభేరి, బెంగళూరు :**

'న్యాయం అనేది కేవలం తీర్పుగా ఉండిపోకూడదు అది బాధితుల తరఫున వినిపించే గళంగా ఉండాలి అని భావించిన గొప్ప న్యాయ కోవిదుడు జస్టిస్ వి. గోపాల గౌడ. అలాంటి అసమాన్య వ్యక్తి సమక్షంలో నిలబడి ప్రసంగిచడం అదృష్టంగా భావిస్తున్నాను. నేను ఇక్కడికి రాజకీయ నాయకుడిగా రాలేదు. భారత దేశంలో సుప్రసిద్ధుడైన న్యాయ కోవిదుడికి విద్యార్థిగా వచ్చాన'ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సంతోషం వ్యక్తం చేశారు.

సామాన్య కుటుంబం నుంచి వచ్చి అసమాన్యుడిగా ఎదిగి, తన పదవీకాలం మొత్తంలో పీడితుల పక్షాన నిలచి, అత్యున్నత న్యాయ స్థానానికి న్యాయమూర్తిగా జస్టిస్ గోపాల గౌడ అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. జస్టిస్ గోపాల గౌడ జన్మ దినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం సాయంత్రం బెంగళూరులోనూ కర్ణాటక విధాన సౌధలో... ఆయన జీవితంపై

...మిగతాది 2 లో



## ఆటో వాలా.. రోజు గడిచేది ఎలా..

**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 7:**

రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమంలో భాగంగా వారికి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చింది. అయితే మహిళలకు లబ్ధి చేకూర్చే ఉచిత బస్సు పథకం.. పరోక్షంగా ఆటో డ్రైవర్ల ఉపాధిని దెబ్బతీసింది. ప్రయాణానికి ఆటోలను వినియోగించే మహిళలు.. ఉచి తం కావడంతో

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## కొమురం భీమ్ కు ఎమ్మెల్సీ నివాళులు

మరణం చరిత్ర అవుతుంది. కొమురం భీమ్ తన మరణంతో ఆదివాసీలకు ఎన్నో హక్కులను పర్మినెంట్ గా సాధించి పెట్టారు. మావా నాటే మావా రాజ్' అంటే మా గూడెంలో మా రాజ్యమే ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. జల్, జంగిల్, జమీన్ అనగా నీరు, అడవి, భూమి మీద ఆదివాసీలకే హక్కు ఉండాలని ఆయన పోరాటం చేశారు. నిజాం ప్రభుత్వాన్ని తలవంచేలా చేసి ఆదివాసీలు తమ సమస్యలు చెప్పుకునేలా దర్బార్ నిర్వహించేలా చేశారు. ఇప్పటికీ కొమురం భీమ్ గౌరవార్థం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నమంటే అది ఆయన గొప్పతనం. కొమురం భీమ్ కి జోడే ఘాట్ వద్ద స్మృతి వనం కట్టుకున్నాం. తెలంగాణ వచ్చాక ఆయనకు తగిన గౌరవం ఇచ్చుకున్నాం. గుస్సాడీ ఉత్సవాల కోసం గత ప్రభుత్వం ఏటా ప్రతి గూడానికి రూ. 25 వేలు ఇచ్చేది. కాంగ్రెస్ ప్రభుత్వం పెరిగిన ధరలను పరిగణలోకి తీసుకుని ఈ ఉత్సవాల కోసం రూ. 50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ ఉత్సవాలు ఆదివాసీ సంస్కృతిని ప్రతిబింబిస్తాయి. కనుక ఈ సంస్కృతిని కాపాడాలి. అది ప్రభుత్వం బాధ్యత. కచ్చితంగా గుస్సాడి ఉత్సవాలకు డబ్బులు ఇవ్వాలి. కాంగ్రెస్ వచ్చాక గూడెలలో అభివృద్ధి ఆగిపోయింది. మహిళలకు కనీసం ప్రసూతి సౌకర్యాలు లేని పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్యలపై కొమురం భీమ్ స్ఫూర్తితో జాగృతి పోరాటం చేస్తుంది. మా ఆదివాసీ విభాగం అధ్యక్షుడు లోకిని రాజు ఆధ్వర్యంలో ఆదివాసీలతో చర్చలు చేస్తున్నాం. ఆదివాసీల హక్కుల పోరాటం కోసం త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తాంమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. రూప్ సింగ్ నాయక్, ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, ఆదివాసీ జాగృతి అధ్యక్షుడు లోకిని రాజు తదితరులు పాల్గొన్నారు

## బీహార్ ఎన్నికల్లో కేజ్రీవాల్ దూకుడు

అయితే ఇప్పుడు ఆయన బీహార్‌లోనూ రంగంలోకి దిగేందుకు సిద్ధమయ్యారు. ఈ ఎన్నికలను తేలికగా తీసుకోమని, తమ సత్తా చాటుతామని ఇప్పటికే కేజ్రీవాల్ ప్రకటించడం బీహార్ రాజకీయాలను హీటెక్కించింది.

**కేజ్రీవాల్ వ్యూహాత్మక ప్రణాళిక..**

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ (AAP) అన్ని స్థానాల్లో అభ్యర్థులను పోటీకి నిలబెడతామని ప్రకటించింది. 11 మంది అభ్యర్థులతో కూడిన మొదటి జాబితా ఇప్పటికే విడుదల చేసింది. అయితే బీహార్‌లో పాతుకుపోయిన కుల రాజకీయాలు, స్థానిక పార్టీల బలమైన ఓటు బ్యాంకుల ముందు AAP నిలబడుతుందా? అనవసరంగా సమయాన్ని వృథా చేస్తోందని పలువురు వాదిస్తున్నారు. కానీ ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను అర్థం చేసుకోవడం అంత సులభం కాదు. ఆయన ప్రతి కదలిక బహుముఖ ప్రజ్ఞతో కూడుకున్నది. జూలైలో కేజ్రీవాల్ తన పార్టీ బీహార్ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తుందని, ఇండియా బ్లాక్‌తో పొత్తు పెట్టుకోదని స్పష్టం చేశారు. ఇందుకు అనుగుణంగానే ఆయన వ్యూహాత్మక ప్రణాళికతో బరిలోకి దిగుతున్నారు.

**హిందీ బెల్ట్‌లో పట్టు కోసమే..**

ఆమ్ ఆద్మీ పార్టీని జాతీయ స్థాయిలో విస్తరించడమే అరవింద్ కేజ్రీవాల్ ఆశయం. బీహార్ ఎన్నికలు దీనికి చాలా కీలకం. ఢిల్లీ, పంజాబ్‌లలో విజయం సాధించిన తర్వాత ఆప్ జాతీయ ప్రత్యామ్నాయంగా తనను తాను స్థాపించుకోవాలనుకుంటోంది. బీహార్‌లో 243 సీట్లలో స్వతంత్రంగా పోటీ చేయడం ఈ దిశలో కీలకమైన అడుగు. దీనికి మరొక కారణం ఏమిటంటే.. హిందీ బెల్ట్‌ను నిలబెట్టుకోవాలంటే బీహార్‌లో పట్టు సాధించడం చాలా ముఖ్యం. బీహార్‌లో కనీసం ఒక స్థానంలోనైనా గెలిస్తే ఆ తర్వాత పార్టీని విస్తరించడం సులభం అవుతుందని కేజ్రీవాల్ భావిస్తున్నారట. ఈ విజయంతో భవిష్యత్తులో ఇతర హిందీ రాష్ట్రాలలో తమ ప్రభావాన్ని విస్తరించవచ్చని పార్టీ విశ్వసిస్తుంది.

**బీహారీ వలసదారుల మద్దతు..**

విద్య, ఆరోగ్యం, ఉచిత విద్యుత్, నీరు, అవినీతి రహిత పాలన వంటి హామీలను బీహార్‌లో ప్రకటించాలని ఆప్ భావిస్తోంది. ఇప్పటికే బహిరంగ ర్యాలీలో ఢిల్లీ పాఠశాల ఆసుపత్రి నమూనాను బీహార్‌లో అమలు చేస్తామని అరవింద్ కేజ్రీవాల్ హామీ ఇచ్చారు. ఈ నమూనా ముఖ్యంగా ఢిల్లీలో ఆప్ పని గురించి తెలిసిన పట్టణ, సెమీఅర్బన్ ఓటర్లు, యువత, వలస బిహారీలను ఆకర్షించడం లక్ష్యంగా పెట్టుకుంది. బీహార్‌లో నిరుద్యోగం, విద్య లేకపోవడం, వలసలు ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. యువత, మధ్యతరగతి ప్రజలను ఆకర్షించడానికి ఆప్ ఈ అంశాలను లేవనెత్తుతోంది. పూర్వాంచల్ నుండి వచ్చిన బిహారీ వలసదారులు ఢిల్లీలో ఆప్‌కు మద్దతు ఇచ్చారని, ఇప్పుడు బీహార్‌లో కూడా అదే మద్దతును కోరుకుంటున్నారని పార్టీ పేర్కొంది.

**బలమైన పునాది వేయాలనే..**

ఢిల్లీ, పంజాబ్ విజయాల తర్వాత ఆప్ తనకు తాను జాతీయ ప్రత్యామ్నాయంగా ఎదగాలని కోరుకుంటోంది. అలా చేయడానికి బీహార్ వంటి రాష్ట్రాలలో ముందుగా అడుగు పెట్టాలి. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఆశించిన విజయాన్ని సాధించలేకపోయినా.. రాబోయే పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు అది ఖచ్చితంగా పునాది వేస్తుంది. బీహార్‌లో 243 స్థానాల్లో స్వతంత్రంగా పోటీ చేయడం ప్రణాళికలో ఒక అడుగు వేయడమే. గుజరాత్‌లో మాదిరిగానే ఆమ్ ఆద్మీ పార్టీ మొదట బీహార్‌లోని పట్టణ స్థానిక సంస్థల్లో కొన్ని సీట్లను గెలుచుకోవడం ద్వారా ప్రజలను ఆకట్టుకోవచ్చు. ఈ ఎన్నికల్లో అన్ని అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేయాలనే ఆప్ లక్ష్యం కూడా బీహార్‌లో దాని సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడంలో భాగమే. ఇక గ్రామీణ ప్రాంతాల్లో ఆప్ సంస్థాగతంగా బలహీనంగా ఉంది. కానీ పాట్నా, ముజఫర్‌పూర్, బెగుసరాయ్ వంటి ప్రాంతాల్లో ఆప్ 24% ఓట్లను సాధించే అవకాశం ఉందని పలు సర్వేలు అంచనా వేస్తున్నాయి. ఆమ్ ఆద్మీ పార్టీ కూడా ఇక్కడ అనేక సంవత్సరాలుగా సామాజిక, రాజకీయ రంగాలలో చురుగ్గా పనిచేస్తున్న అభ్యర్థులను నిలబెడుతోంది. ఈ వ్యక్తులకు వారి స్వంత బలమైన ఓటు బ్యాంకు ఉందని పలు సర్వేలు వెల్లడించాయి. అయితే ఆప్ దెబ్బ మాత్రం బీహార్ ప్రధాన పార్టీ JD(U)పై ఎఫెక్టు చూపించబోతుందని రాజకీయ నిపుణులు చెబుతున్నారు. ఆప్ వల్ల ఓట్లు చీలితే ఫలితాలు తారుమారు అయ్యే అవకాశం ఉందంటున్నారు.

## పీడితుల గొంతు జస్టిస్ వి. గోపాల గౌడ

రచించిన మానవతావాది పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "జస్టిస్ గోపాల గౌడ జీవితాన్ని పరిశీలిస్తే ఒక స్ఫూర్తివంతమైన ప్రయాణం గుర్తొస్తుంది. చిక్కబల్లాపూర్ జిల్లాలోని, చింతామణి రీజియన్, పెద్దూరు అనే మారుమూల గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించి తన పట్టుదలతో ఉన్నత స్థానాలు అధిరోహించిన ఆయన యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారు. సాధారణ అడ్వకేట్ గా తన ప్రయాణాన్ని మొదలుపెట్టి కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తిగా, ఒడిశా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, అనంతరం అత్యున్నత న్యాయస్థానానికి న్యాయమూర్తిగా గోపాల గౌడ అందించిన సేవలు ఎనలేనివి. నిజాయితీ, నిబద్ధత, కఠోర శ్రమ అనే ఆయుధాలే ఆయన్ని ముందుకు నడిపించాయి. జులై 2025లో నేను ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ... జస్టిస్ వి.గోపాల గౌడ నాకు కేవలం స్ఫూర్తిప్రదాత మాత్రమే కాదు నా మెంటార్ కూడా అని చెప్పాను. రాజ్యాంగ పరిరక్షణకు ఆయన చూపించే అవిశ్రాంత పోరాటం, విలువలు, నన్ను ఆ మాట అనేలా చేశాయి.

ప్రభుత్వాలు ఐదేళ్లకోసారి మారే అవకాశం ఉంటుంది. పాలకులు కూడా మారతారు. కానీ భారత దేశ రాజ్యాంగం ఎప్పటికీ తన పని తాను చేసుకుంటూ వెళ్తుందని జస్టిస్ గోపాల గౌడ బలంగా నమ్ముతారు. పాటిస్తారు. ప్రభుత్వాలు రాజ్యాంగ విరుద్ధంగా ముందుకు వెళ్లిన ప్రతిసారి శ్రీ గోపాల గౌడ నిర్మోహమాటంగా తన అభిప్రాయాన్ని వెలిబుచ్చడంలో ముందుంటారు. ప్రభుత్వాలుగాని, కార్యనిర్వహక వ్యవస్థలుగాని రాజ్యాంగానికి కట్టుబడే పని చేయాలని, అప్పుడే నిజమైన రాజ్యాంగ ఫలాలు సామాన్యుడికి అందుతాయని ఆయన చెబుతారు. రాజ్యాంగ రక్షణ కూడా దేశ భక్తిగానే భావించే జస్టిస్ గౌడ జీవితం, ఆయన మాటలు నన్ను ఎంతో ఉత్తేజితం చేస్తాయి. నైతిక విలువలు పాటిస్తూ చట్టబద్ధంగా రాజ్యాంగ రక్షణకు ఆయన ముందుకు వెళ్తారు. గోపాల గౌడ ఆలోచనలు, ఆయన పాటించే విలువలు, చూపించే తెగువ కూడా జాతీయ సమైక్యత కిందకే వస్తాయి. వాటిని భావితరాలకు అందంగా అందిండంలో నిబద్ధతగా పని చేస్తారు. రాజ్యాంగం అనేది కేవలం ఒక పుస్తకం కాదు. రాజ్యాంగం ఎప్పుడూ దానిని రక్షించే వారి చేతుల్లో ఉండాలని జస్టిస్ గోపాల గౌడ చెబుతుంటారు. మేము ఆయన మాటలకు, మేధస్సుకు ఎప్పుడూ రుణపడి ఉంటాం. రాజ్యాంగ రక్షణలో ఆయనకి ఉన్న స్పష్టత, అవగాహన గొప్పవి. ప్రజాస్వామ్య పరిరక్షణకు మీ మాటలు పునాదులుగా పని చేస్తాయి.

# దిగంబర రహస్యం

# తెలిసిందోచ్...

## అఘోరీల మధ్య ఆవాసం..!? దిగంబర కామ్లే నివాసం!?

## క్షుద్ర పూజలు, వాస్తు దోషాలు, డొనేషన్ ల పేర్లతో వసూళ్లు...!?

✍ జయభేరి, హైదరాబాద్ :



ఎన్ నైన్ మీడియా దళితుల వైపు ఉంటుందంటూ ప్రకటించుకుని ఆ దిశగా అంబేద్కర్ భావజాలాన్ని బుద్ధిజాన్ని ప్రకటిస్తున్నామంటూ తానే లీడర్ గా సమాజంలో దృష్టి కోణాన్ని మన్నించి తనలోని రాక్షసత్వాన్ని అవసరం వచ్చినప్పుడు నిజ స్వభావాన్ని బయటికి తీసేవాడని విశ్వసనీయ సమాచారం మేరకు వెలుగులోకి వస్తున్న సంచలన నిజాలు ఇప్పుడు బట్ట బయలవుతున్నాయి.. ఇంతకీ దిగంబర కాంబ్లే అనే వ్యక్తి తెలంగాణ వ్యక్తి కానే కాదు. తాను నిర్మల్ లో కొన్ని ఏళ్ల క్రితం నివాసాన్ని ఏర్పాటు చేసుకొని తెలంగాణ వాడిగా చలామణి అవుతూ తెలుగు భాష కూడా సరిగా మాట్లాడలేని పరిస్థితిలో కూడా తెలంగాణ వాడిగా పేరు పొందుతూ మాల సామాజిక కులంలో ఓ ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్నాడు. సరే సామాజిక దృష్టికోణాన్ని పక్కన పెడితే, మాల సమాజానికి నాయకుడిగా ఎదుగుతూ బుద్ధిజాన్ని ప్రకటిస్తూ అంబేద్కర్ వాదాన్ని బలంగా నూరిపోస్తు పబ్బం గడుపుకుంటూ తనలోని రాక్షసత్వాన్ని అవసరం వచ్చినప్పుడు బయటికి తీసే వాడు అని విశ్వసినీయ సమాచారం.

నిజానికి మైనర్ బాలికపై అత్యాచారం చేసి నిందితుడిగా ఎఫ్ఐఆర్ లో నమోదు చేయబడిన ఇతను మాత్రం పోలీసులకు చిక్కకుండా కాశీలో అఘోరీల మధ్య నివసిస్తున్నాడని తెలుస్తోంది. ఎందుకంటే బాబాలు, అఘోరీల మధ్యనే ఎక్కువగా తాను నివసిస్తున్నట్టు తెలుస్తోంది. ఒకవైపు తాను పెట్టుకున్న ఎన్ నైన్ మీడియాలో పనిచేసే సిబ్బంది అవమానాలు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారి ఫోన్ కూడా తీయని పొజిషన్లో సదరు ఈ పెద్దమనిషి ఉన్నాడు అంటే ఇలాంటివారు సమాజంలో ఇంకా ఎంతమంది ఉన్నారో అన్న కోణంలో సమాజంలో ఓ పెద్ద చర్చ నడుస్తోంది. బుద్ధిజాన్ని ప్రకటిస్తూ అంబేద్కర్ భావజాలాన్ని ప్రజలకు తెలియజేస్తూ ఉన్న ఈ పెద్ద మనిషి దిగంబర కామ్లే వాస్తు దోషాలను చెబుతూ అనేకమందిని తన ఫాలోవర్స్ గా మార్చుకుంటూ, సదరు వాళ్ళింటికి వెళ్లి ఇక్కడ వాస్తు బాగుంది అక్కడ వాస్తు బాగలేదని చెప్పి వారి దగ్గర నుంచి డబ్బులు భారీగానే గుంజుకున్నాడనే సమాచారం ఇప్పుడిప్పుడే సమాజం నిండా వ్యాపిస్తుంది. బుద్ధిజాన్ని ప్రకటించే ఈ పెద్ద మనిషికి వాస్తుతో పనే ఉంది? అంబేద్కర్ భావజాలాన్ని నూరిపోస్తున్న ఈ కామాంధుడికి మతం క్షుద్ర పూజలు, అఘోరీల మధ్య నివాసాలు ఏంటి? ఒకవైపు దళిత



✍ కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్ (జయభేరి),
తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఎడిటోరియల్
జర్నలిస్ట్ అవార్డు గ్రహీత, కవి, గాయకుడు,
రచయిత, సామాజిక ఉద్యమకారులు

సమాజాన్ని ఆదుకుంటున్నాం అన్నట్టుగా సవతి ప్రేమను చూపిస్తూ అట్రాసిటీ కేసు పెడతారు దుర్మార్గులు అని మతోన్మాదులు పెట్రేగిపోతున్న తరుణంలో దళిత సంఘాలు మాత్రం ఈ కేసును మరిచిపోయినట్టుగానే వ్యవహరిస్తున్నారు. దిగంబర కామ్లే అనే ఈ పేరు ఇంతకుముందు బుద్ధిష్టుగా అంబేద్కర్ భావజాలాన్ని నూరిపోసే నాయకుడిగా అందులోనూ దాదా అని పిలిపించుకున్న దిగంబర కామ్లే క్షుద్ర పూజలు నిధి నిక్షేపాలు ఎక్కడున్నాయో తెలుసుకోవడంలో దిట్టగా పేరు పొందడని వినిపిస్తోంది. ఏది ఏమైనా మైనర్ బాలికపై అత్యాచార యత్నం, అనే ఆరోపణలతో ఎఫ్ఐఆర్ నమోదైన పోలీసులు ఇంతవరకు అతని అరెస్టు చేయక పోవడం, వెనుక ఏమైనా మతలబు రాజకీయ కోణం ఉందా? అన్న ఆరోపణలు గుప్పం ఉన్నాయి. ఏవీ లేకపోతే కాశీలో అఘోరీల మధ్య నివాసం ఉంటున్నాడని వార్తలు ఆ నోట ఈ నోట వినిపిస్తున్నాయి. బాలిక కన్న తండ్రి ఆవేశంతో మాట్లాడిన మాటలు సమాజం మొత్తం విన్న దళిత సంఘాలు ఎందుకో మౌనాన్ని పాటిస్తున్నాయి.. మనువాదులకు నోర్లు లేస్తున్న దళిత సంఘాలకు నోర్లు ఎందుకు మూతపడుతున్నాయి. సమాజంలో దళిత సంఘాలు ఉన్నాయ లేవా? ఉంటే అవి నిద్రపోతున్నాయి? అన్న అనుమానాలు కూడా కలిగిస్తున్నాయి. ఒక దళిత మైనర్ బాలికపై పెద్ద మనిషిగా చలామనవుతున్న దిగంబర కామ్లే చేసిన దాడికి ఆకృత్యానికి నీచ పనికి ఎందుకు పెద్ద మనుషులుగా చాలామనవుతున్న ఉద్యమకారులు దళిత సంఘాలు అంబేద్కర్ భావజాలాన్ని విశ్వ వ్యాప్తం చేస్తున్న సదరు పెద్ద మనుషులు ఎందుకు మౌనంగా కూర్చుంటున్నారు..? తెలంగాణ సమాజంలో దళిత సంఘాలు చచ్చిపోయాయ? అన్న అనుమానం కలుగుతోంది అంటూ మైనర్ బాలికపై అభిమానాన్ని పెంచుకుంటున్న మహిళా సంఘాలు దుమ్మెత్తి పోస్తున్నాయి. ఇప్పటికైనా అంబేద్కర్ భావజాలాన్ని సనాతన ధర్మాన్ని వ్యతిరేకిస్తున్న ప్రతి ఒక్కరూ ఒక షెడ్యూల్ క్యాస్ట్ మైనర్ బాలికపై అన్యాయం జరిగితే ఎందుకు తెలంగాణ సమాజంలో ఉద్యమం నడిపించలేకపోతున్నారో సోషల్ మీడియాలో సెలబ్రిటీలు గా పిలవబడుతున్న వారే సమాధానం చెప్పాలి?



## ఆటోవాలా.. రోజు గడిచేది ఎలా..

బస్సు ప్రయాణానికే మొగ్గు చూపుతు న్నారు. రోజంతా కష్టపడినా పూట గడవని దయ నీయ స్థితిలో ఆటో డ్రైవర్లు బతుకులు వెళ్లదీస్తున్నారు. వాస్తవానికి ఉచిత బస్సు పథకం కారణంగా ఆటో డ్రైవ ర్లకు నష్టం కలుగుతుందని భావించిన రాష్ట్ర ప్రభుత్వం వారికి ఏడాదికి రూ. 12,000 అందిస్తామని హామీ కూడా ఇచ్చింది. కానీ ఆ హామీ కార్యరూపం దాల్చలేదు. పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. ఉచిత బస్సు ప్రయాణ విధానంతో దెబ్బ తిన్న ఆటో డ్రైవర్లకు ఏపీ ప్రభుత్వం ఇప్పటికే సంవత్స రానికి రూ.15,000 అందిస్తున్నది.దీంతో ఆటో డ్రైవర్లకు అండగా నిలవడంలో ఏపీని ఆదర్శంగా తీసుకుని తమ జీవనోపాధిని కాపాడుకోవడానికి వార్షిక ఆర్థిక సహాయం అందించాలని తెలంగాణ ఆటో డ్రైవర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వేలాది కుటుం బాలు మనుగడ కోసం పోరాడుతున్నప్పటికీ ప్రభుత్వ హామీ మాత్రం ఇప్పటికీ కాగితాలకే పరిమితమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన రూ.12,000 వార్షిక సహాయాన్ని వెంటనే విడుదల చేయాలని తెలంగాణలోని యూనియన్లు ముక్త కంఠంతో డిమాండ్ చేస్తున్నాయి. 'తెలంగాణ ప్రభుత్వం వాగ్దానం చేసిన ఆర్థిక సహాయాన్ని వీలైనంత త్వరగా విడుదల చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం. ఆర్థిక సహాయం లేకుండా వేలాది మంది డ్రైవర్లకు మనుగడ అసాధ్యంగా మారింది' అని తెలంగాణ ఆటో డ్రైవర్, కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఆటో యూనియన్ల జేఏసీ కన్వీనర్ బండారపు వెంకటేశం వాపోతున్నారు. 'మా ఆదాయాలు పడిపోయాయి, అప్పులు పెరుగుతున్నాయి, పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది.' అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ అంతటా ఆటో డ్రైవర్లు జీవనోపాధికి సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నామని చెబుతున్నారు.

ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలులోకి తీసుకురావడంతో పాటు.., ఓలా, ఉబర్ వంటి ప్రైవేట్ రైడ్ హెయిలింగ్ ప్లాట్‌ఫామ్‌ల ఆధిపత్యం వల్ల ఆటోవాలాల రోజువారీ ఆదాయం తగ్గింది. చాలా మందిని పేదరికంలోకి నెట్టింది. ఈ నష్టాలను పూడ్చడానికి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక ఉపశమనం ప్రవేశపెట్టినప్పటికీ, తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీ మాత్రం ఇంకా నెరవేరలేదు.హైదరాబాద్‌లో 3 లక్షలకు పైగా ఆటో డ్రైవర్లు, తెలంగాణ అంతటా 10 లక్షలకు పైగా అంటే దాదాపు 25 లక్షల మంది ఈ వృత్తిపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడి ఉన్నారు. రాష్ట్ర రవాణా నెట్‌వర్క్‌లో వారిది కీలక పాత్ర అయినప్పటికీ, వారికి ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సంక్షేమ పథకాలేవి అందుబాటులో లేవు. పరిస్థితిని మరింత దిగజార్చే విధంగా ఇంధన ధరలు, జీవన వ్యయం విపరీతంగా పెరిగినప్పటికీ, ఛార్జీలు మాత్రం ఇప్పటికీ కనీసం రూ. 20, కిలోమీటరుకు రూ. 12 గానే ఉంది. చాలా మంది డ్రైవర్లు ఇప్పుడు నెలకు రూ. 15,000 నుంచి రూ. 20,000 మాత్రమే సంపాదిస్తున్నారు.ఇంటి కిరాయి, కిరాణా సామాగ్రి, పిల్లల పాఠశాల ఫీజులు వంటి ప్రాథమిక అవసరాలను తీర్చడానికి కూడా వారి ఆదాయం సరిపోవడం లేదు. వాహనాలను అద్దెకు తీసుకునే వారు మరింత దారుణమైన పరిస్థితిలో ఉన్నారు. రోజుకు రూ.400 నుంచి రూ.500 వరకు ఆటోకు కిరాయి చెల్లిస్తున్నారు. ఈ గణాంకాలన్నీ ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సంక్షోభం స్థాయిని వెల్లడిస్తున్నాయి. మేము రోజుకు 10 నుండి 12 గంటలు పని చేస్తాం, కానీ ఇప్పటికీ మా జీవితాలు మారాలేదు' అని ఆటో డ్రైవర్ వెంకటేశం చెబుతున్నారు. ప్రభుత్వం నిర్వహించే రైడ్‌బుకింగ్ అప్లికేషన్ వారి భారాన్ని గణనీయంగా తగ్గించగలదని కూడా ఆయన అభిప్రాయపడుతున్నారు. ప్రతి రైడ్‌లో 40 శాతం వరకు కమీషన్ వసూలు చేసే ప్రైవేట్ యాప్‌ల మాదిరిగా కాకుండా, రాష్ట్ర నిర్వహణ ప్లాట్‌ఫామ్ డ్రైవర్లు తమ సంపాదనలో ఎక్కువ భాగాన్ని మిగుల్చుకోవడానికి, ప్రభుత్వం ఈ రంగాన్ని మరింత సమర్థవంతంగా నియంత్రించడంలో సహాయపడటానికి ఉపయోగపడుతుంది.మాజీ మంత్రి కేటీఆర్ ఇలాంటి ప్రణాళికను ప్రతిపాదించగా, రాష్ట్ర ప్రభుత్వం దానిని పునరుద్ధరించేందుకు ఆసక్తి చూపలేదు. దీంతో ఆవేదన చెందుతున్న ఆటో డ్రైవర్లలో ఆగ్రహం పెరిగిపోతున్నది. అయితే ఆటో డ్రైవర్ల దుస్థితిపై సికింద్రాబాద్‌లోని భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) ఇన్‌ఛార్జ్ శ్రీధర్ స్పందిస్తూ... ఉచిత బస్సు పథకం, యాప్ ఆధారిత సేవలకు ముందు, డ్రైవర్లు రోజుకు రూ.2,500 నుంచి రూ.3,000 సంపాదించారని గుర్తు చేశారు. ఇప్పుడు, రూ.1,000 సంపాదన కూడా చాలా కష్టతరంగా మారిందని, రూ.12,000 సహాయాన్ని వెంటనే అమలు చేయాలని, రైడ్ హెయిలింగ్ కంపెనీలు వసూలు చేసే కమీషన్లను పరిమితం చేయాలని రవాణా మంత్రి పొన్నంకు ఆయన విజ్ఞప్తి చేశారు. 'ఆరేళ్లుగా ఈ వృత్తిలోనే కష్టపడుతున్నా ప్రస్తుతం రోజుకు కనీసం రూ. 1000 సంపాదించడం కూడా కష్టమైపోయింది. ఈ సంపాదన నా కుటుంబాన్ని పోషించడానికి సరిపోవడం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో ఆటో డ్రైవర్లను ఆదుకునేందుకు అక్కడి ప్రభుత్వం ముందడుగు వేసింది.

కానీ తెలంగాణ ప్రభుత్వం మాత్రం తప్పుడు వాగ్దానాలు ఇచ్చి ఆటోడ్రైవర్లను విస్మరించిందని' లోతుకుంటకు చెందిన ఆటో డ్రైవర్ జేమ్స్ తన ఆవేదనను పంచుకున్నారు.ప్రస్తుతం ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న ఆర్థిక ఒత్తిడి విషాదకరంగా, ఆత్మహత్యలకు కూడా దారితీస్తున్నది. 198 మంది ఆటో డ్రైవర్లు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నారని, మరికొందరు ఈ వృత్తిని విడిచిపెట్టారని యూనియన్ నాయకులు చెబుతున్నారు. అయినా ఇప్పటికీ ఆటో నడుపుతున్న వారు భారీ అప్పుల్లో కురుకుపోతున్నారు. వాహన రుణాలపై వడ్డీగా ప్రతి నెలా రూ. 10,000 లేదా అంతకంటే ఎక్కువ చెల్లిస్తున్నారు.ప్రభుత్వం తమ దుస్థితిని నిర్లక్ష్యం చేస్తోందని యూనియన్లు ఆరోపిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ పండుగల సమయంలో ఆర్థిక సహాయం పంపిణీ చేస్తుండగా, కానీ తెలంగాణలో మాత్రం ఆటో డ్రైవర్లు ఆర్థిక సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం ఇప్పుడు వాగ్దానం చేసిన సహాయంలో రూ. 1,000 కోట్లకు పైగా బాకీ ఉందని నాయకులు అంచనా వేస్తున్నారు. ఛార్జీల సవరణలు, సంక్షేమ పథకాలు, ఆర్థిక సహాయం, రైడ్‌హెయిలింగ్ ప్లాట్‌ఫామ్‌ల నియంత్రణతో సహా తక్షణ చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు చేపడుతామని ఆటోడ్రైవర్లు హెచ్చరిస్తున్నారు.ఒకప్పుడు ఎంతో మంది జీవనోపాధి వనరుగా ఉన్న ఈ ప్రాంతంలో ఇప్పుడు మనుగడ కోసం రోజువారీ పోరాటం చేయాల్సివస్తున్నది. ఆదాయాలు కుప్పకూలిపోవడం, అప్పులు పెరగడం, ఆత్మహత్యలు పెరగడంతో, తెలంగాణ ఆటో డ్రైవర్లుగా తమ బతుకులు కునారిల్లాయని చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ చేస్తున్నట్టుగా ప్రభుత్వం ఇప్పుడు చర్య తీసుకోవాలని వారు తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# మాజీ సీఎం వై ఎస్ జగన్ పర్యటనను విజయవంతం చేయండి

జయభేరి, పరవాడ:

అనకాపల్లి జిల్లా పరవాడ మండలం స్థానిక వై.సి.పి పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు అధ్యక్షతన పరవాడ మండల నాయకులు తో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పైల శ్రీనివాస్, మండల జడ్పిటిసి పిఎస్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భం గా మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉత్తరాంధ్ర ప్రాంతానికి తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని ఉత్తరాంధ్ర ప్రాంతానికి తలమానికం అయినటువంటి విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీక రణ చేయడానికి ముందడుగు వేయడంతో పాటు, విద్యా రంగంలో ఎంతో ప్రతిష్టాత్మకమైనటువంటి ఆంధ్ర యూనివర్సిటీలో కనీస మౌలిక వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలం చెంది విద్యార్థుల బంగారు భవిష్యత్తుతో చేలగాటమాడుతున్నారని,ఈ రాష్ట్రంలో ప్రతి పేదవాడికి వైద్యం ,విద్య అందుబాటు లో ఉండాలని సంకల్పించి నాడు ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీలను ఈ రాష్ట్రానికి తీసుకొచ్చి నిర్మాణాలు చేస్తుంటే ఈ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటిని పీపీపీ ద్వారా ప్రైవేటుపరం చేయడాన్ని తీవ్రంగా నిరసిస్తూ ఈ నెల అక్టోబర్ 9 వ తేదీన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ



జాతీయ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి విశాఖ విమానాశ్రయానికి చేరుకొని అక్కడ నుండి రోడ్డు మార్గం ద్వారా నర్సీపట్నం చేరుకొని అక్కడ మెడికల్ కాలేజీ నిర్మాణాలను పరిశీలిస్తారని లంకెలపాలెం కూడలి లో సుమారు 5000 మంది తో ఘన స్వాగతం పలికి పర్యటనను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గండి రవి కుమార్, చుక్క రాము నాయుడు, పరవాడ మండల వైస్ ఎంపీపీ లు బంధం నాగేశ్వరరావు, బూస అప్పల రాజు, పాలిశెట్టి సురేష్ రాజ్ వెన్నల పాలెం సర్పంచ్ వెన్నల అప్పారావు, భరణికం సర్పంచ్ పెదిశెట్టి పూజ శేఖర్, కలపాక సర్పంచ్ బోండా కనకరావు, గొర్లివాని పాలెం సర్పంచ్ గొర్లి గోపి అమ్మలు మండల ప్రధాన కార్యదర్శి నందవరపు శ్రీను, బండారు శ్రవణ్ కుమార్ మండల ఎస్.సి సెల్ అధ్యక్షులు ఈదులపాక సన్యాసిరావు, వై.సి.పి నాయకులు కావలి రాజు సురాడ మ సేను, మడక సూరిబాబు, బొద్దపు చిన్నారావు వెన్నెల సింహాద్రి, డెక్క శ్రీనివాసరావు, కలవలపల్లి సత్యన్నారాయణ కన్నూరు నేస్తాలు, పైల సత్యనారాయణ (బొబ్బిలి), గండి సూరిబాబు, పైల రేగారావు కూండ్రపు సోము నాయుడు పాసిల దివ్య, వై.సి.పి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ సదస్సుకు గోవిందు కిరణ్ కి ఆహ్వానం

జయభేరి, దేవరకొండ :

స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో ఈ నెల 8న దుబాయిలో జరగనున్న అంతర్జాతీయ సదస్సుకు హాజరు కావాలని హైదరాబాద్ బ్రాంచ్ కి చెందిన గోవిందు కిరణ్ (దేవరకొండ)కి ఆహ్వానం అందింది. స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ లో అత్యుత్తమ బిజినెస్, కస్టమర్స్ కు ఉత్తమ సేవలు అందించినందుకు గాను గోవిందు కిరణ్ కి ఈ అవకాశం లభించినట్లు సీనియర్ సేల్స్ మేనేజర్ వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన్ను బ్రాంచ్ మేనేజర్ ఆదిల్, రీజినల్ మేనేజర్ యుగంధర్ మరియు బ్రాంచ్ అధికారులు, సిబ్బంది అభినందించారు.

## కోర్టు విధులు బహిష్కరించిన న్యాయవాదులు



జయభేరి, దేవరకొండ :


సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై దాడికి నిరసనగా మంగళవారం దేవరకొండ న్యాయవాదుల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు తమ విధులను బహిష్కరించారు.కోర్టు ప్రాంగణం ఎదుట న్యాయవాదుల నిరసన తెలిపారు.దేశ అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తిపై దాడికి పాల్పడిన న్యాయవాదిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు అన్నారు.

## పౌర్ణమి సందర్భంగా స్వర్ణ రథం ముందు గీత హోమం



జయభేరి, దేవరకొండ :

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం స్వర్ణ రథం ముందు పౌర్ణమి సందర్భంగా గీత సత్సంగం వారి ఆధ్వర్యంలో గీతా హోమం వైభవంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ దంపతులు, గీత సత్సంగం అధ్యక్షులు నీల పాండురయ్య, ఆర్య సంఘం గౌరవ అధ్యక్షులు పానగంటి మల్లయ్య దంపతులు, దొడ్డి వెంకటేశ్వర్లు దంపతులు, దొడ్డి సుధాకర్ దంపతులు,గీత సత్సంగం కమిటీ వారు ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఐ సిద్ధం కావాలి



జయభేరి, తుర్కపల్లి, అక్టోబర్ 07:

స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఐ సిద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గోదా శ్రీరాములు అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో వల్లపు భగవంతు అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల షెడ్యూలు వచ్చినందున ఆలేరు నియోజకవర్గంలోని గ్రామ శాఖలన్నీ సమావేశం జరుపుకొని ఎన్నికలకు సిద్ధం కావాలని, బలమున్నచోట్ల సర్పంచ్, ఎంపీటీసీలకు పోటీ చేయుటకు నాయకత్వం సిద్ధం కావాలని కోరారు. ఎన్నికల్లో మిత్రపక్షంగా ఉన్న కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ, మండల కార్యదర్శి సిలువేరు దుర్గయ్య, సహాయ కార్యదర్శి గుంటుపల్లి సత్తయ్య, కలకుంట్ల సత్యనారాయణ, భూమయ్య, పెద్దులు ,భూక్య హరి, యాదగిరి , మల్లయ్య పాల్గొన్నారు.



## బిసి బిల్లు పై సుప్రీంకోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

- రిజర్వేషన్ అమలుపై కాంగ్రెస్ తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి
- బిజెపి ద్వంద నీతి, కుట్రలపై ప్రజలను చైతన్యం చేస్తాం
- జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్

జయభేరి, గజ్వెల్, అక్టోబర్ 07 :

42 శాతం రిజర్వేషన్ అంశంపై సుప్రీంకోర్టు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 60 శాతానికి పైగా బలహీన వర్గాల జనాభా ఉన్నప్పటికీ, కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం జాగృతి ఉద్యమించి బలహీన వర్గాల ప్రజల్లో కదలిక తెచ్చినట్లు గుర్తు చేశారు. ఈ క్రమంలో వారి నుండి సంపూర్ణ మద్దతు దక్కుతున్నట్లు తెలిపారు. అయితే సుప్రీంకోర్టు నిర్ణయంలో కాంగ్రెస్ తన వంతు పాత్ర పోషించగా, బిజెపి మాత్రం ద్వంద నీతి ప్రదర్శిస్తూ అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నట్లు ఆరోపించారు. ముఖ్యంగా 42 శాతం రిజర్వేషన్ పై బిజెపి పార్టీ చీఫ్ మాట్లాడిన తీరు సిగ్గుచేటుగా ఉందని, మద్దతు ఇస్తున్నట్లు ప్రకటిస్తూనే పార్లమెంటులో స్పందన లేకపోవడం, గవర్నర్ వద్ద బిల్లు పెండింగులో ఉండడం ద్వారా బిజెపి కుటిల యత్నాలు ప్రజలు గ్రహిస్తున్నట్లు చెప్పారు. కాగా 42 శాతం రిజర్వేషన్ పై ఈనెల 8వ తేదీన హైకోర్టులో విచారణ జరుగుతున్నందున కాంగ్రెస్ తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. అలాగే పేద ప్రజలపై భారము మోపకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పెంచిన బస్సు చార్జీల నిర్ణయం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం అన్ని పార్టీలు మద్దతు ప్రకటించాలని, లేనిపక్షంలో ప్రజలే వారికి తగిన బుద్ధి చెప్తారని వివరించారు.

## యుద్ధ నౌక ఆండ్రోత్ జాతికి అంకితం



జయభేరి, విశాఖపట్నం:

భారత నౌకాదళంలో మరో యుద్ధనౌక ఆండ్రోత్ ను... వైస్ అడ్మిరల్ రాజేష్ పెంధర్కర్ జాతికి అంకితం చేశారు. విశాఖ నేవల్ డాక్ యార్డ్ లో జరిగిన కార్యక్రమంలో పలువురు నేవీ అధికారులు పాల్గొన్నారు. భారత నౌకా దళం స్వదేశీకరణ అడుగులో ఇది మరో మైలురాయిగా నిలిచింది. ఇటీవలే అత్యాధునిక యుద్ధనౌకలు అర్నాల, నిస్తార్, ఉదయగిరి, నీలగిరి, నౌకాదళంలో ప్రవేశంతో కొత్త ఉత్సాహం నెలకొంది. ఆండ్రోత్ ను .80 శాతం దేశీయంగా రూపొందించారు. రక్షణ అవసరాలు, నౌకాదళం పరంగా బలోపేతం కావడానికి ఆండ్రోత్ ఉదాహరణగా నిలుస్తుందని అధికారులు చెబుతున్నారు. కోల్ కతాలోని గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్స్ సంస్థ...ఈ యుద్ధ నౌకను నిర్మించింది.

## మానవత్వాన్ని చాటుకున్న బిజెపి నాయకుడు కూండ్రపు

- బ్యాడ్ బాయ్స్ సంఘ సభ్యుల స్ఫూర్తిదాయక సేవా కార్యక్రమం

జయభేరి, పరవాడ:



అనకాపల్లి జిల్లా పరవాడ గ్రామానికి చెందిన బారపు లక్ష్మి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్యం కొనసాగించడంలో కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నది. ఈ విషయం ఆమె కుమారుడు బారపు తేజ తన స్నేహితులు అయిన బ్యాడ్ బాయ్స్ సంఘ సభ్యులకు వివరించాడు. ఈ సమాచారాన్ని తెలుసుకున్న బ్యాడ్ బాయ్స్ సంఘ సభ్యులు వెంటనే స్పందించి పరవాడ బిజెపి నాయకుడు కూండ్రపు సోమునాయుడును సంప్రదించారు. విషయం తెలిసిన సోమునాయుడు మానవతా దృక్పథం తో ముందుకు వచ్చి, బ్యాడ్ బాయ్స్ టీమ్‌తో కలిసి బారపు లక్ష్మీ కుటుంబానికి ₹70,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కూండ్రపు సోమునాయుడు మాట్లాడుతూ సమాజంలో ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు తోడుగా ఉండటం మనందరి సామాజిక బాధ్యత. రాజకీయాలు పక్కనబెట్టి మానవత్వంతో సహాయం చేయడం ప్రతి ఒక్కరి కర్తవ్యం కావాలి. సమాజ సేవే నిజమైన రాజకీయ ధ్యేయం అన్నారు. బ్యాడ్ బాయ్స్ సంఘ సభ్యులు చూపిన సామాజిక స్పృహను ఆయన ప్రశంసిస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు యువతలో మానవత్వానికి దారితీయాలని సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు ఇలాంటి మంచి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని అని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సోమునాయుడు, బ్యాడ్ బాయ్స్ సభ్యుల ఈ సహాయక చర్యను అభినందిస్తూ ఇలాంటి మానవతా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు డిటిఎస్ నాగరాజు, బిజెపి, బ్యాడ్ బాయ్స్ సభ్యులు బండారు అజయ్, లాలం సురేష్, గండి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యుల సమ్మెకు మద్దతుగా సిఐటియు నిరసన




జయభేరి, పరవాడ:

సెప్టెంబర్ 26వ తేదీ నుంచి రాష్ట్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమని వారి డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం పరవాడ మండలం వాడ చీపురుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగ్గర ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గని శెట్టి మాట్లాడుతూ అక్టోబర్ 4 ఏదైనా చలో విజయవాడ నిర్వహించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు సమస్యలపై ప్రభుత్వం పరిష్కరించాలని నిరసన పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. ప్రభుత్వ అధికారులతో జరిగిన చర్చల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యుల సమస్యలను పరిష్కరించడంలో విఫలం కావడంతో అక్టోబర్ 5 నుంచి రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారని ప్రభుత్వం డాక్టర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద పని చేస్తున్న డాక్టర్స్ జీవో 99 ద్వారా కోత విధించడం ఇన్ సర్వీసులో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోట పునర్దరించాలని, సమయం నిర్దేరిత ప్రమోషన్స్, ట్రైబల్ ఆల్బమ్స్, 104 సంచార చికిత్స అలవెన్స్, నేషనల్ ఇంక్రిమెంట్ వాటి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని గని శెట్టి డిమాండ్ చేశారు. డాక్టర్లు చేస్తున్న సమ్మెకు సిఐటియు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, దేవుడమ్మ, సైదులమ్మ, వరలక్ష్మి, ముత్యాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానంతో భార్య హత్య

జయభేరి, ఖమ్మం, అక్టోబరు 7:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామంలో భార్య సునీతను భర్త గోపి కత్తితో నరికి చంపాడు. వీరికి 17 సంవత్సరాల క్రితం పెళ్లి అయ్యింది. ఇంటర్ ఫస్ట్ ఇయర్, 9వ తరగతి చదువుతున్న ఇద్దరు కూతుళ్ళు ఉన్నారు. మద్యానికి బానిసైన భర్త, సునీతపై అనుమానంతో తరచూ గొడవ పడేవాడు. సోమవారం ఉదయం భార్యను బైక్‌పై ఎక్కించుకుని పత్తి చేనుకు వెళ్ళాడు. పొలంలో కంప నరకాలని తన వెంట కత్తి కూడా తీసుకు వెళ్ళాడు.ఇద్దరూ భూమిని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసేవారు. అయితే గోపికి తన భార్యపై అక్రమ సంబంధం ఉందనే అనుమానం కలిగి తరచూ గొడవపడేవాడు. తనతో తీసుకెళ్లిన కోట కత్తితో సునీతను నరికి హత్య చేశాడు. భార్యను కత్తితో నరికి అక్కడే పత్తి చేనులో పడేశాడు. సాయంత్రం అయినా తల్లిదండ్రులు ఇంటికి రాకపోవడంతో కుమార్తెలు బంధువులతో కలిసి చుట్టుపక్కల ఆరా తీశారు. వర్షం వచ్చిన నేపథ్యంలో పిడుగు పడి ఏమైనా జరిగిందేమో అని ఆందోళన వ్యక్తం చేశారు. తర్వాత కుటుంబ సభ్యులు పొలానికి వెళ్లి చూడగా రక్తపు మడుగులో సునీత మృతదేహాన్ని చూసి బోరున విలపించారు. విషయం తెలిసిన వెంటనే జూలూరుపాడు సీఐ శ్రీలక్ష్మి, ఎస్ఐ రవి సంఘటన స్థలాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. నిందితుడు గోపి పరారీలో ఉన్నాడు. అనుమానం పెను భూతం అయ్యి.. మాటల్లో దింపి పొలానికి తీసుకువెళ్ళి అతి కిరాతకంగా నరికి హత్య చేసాడు. అదే పత్తి చేనులో పడేసి పరారయ్యాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తుండగా.. నేడు ఉదయం భర్త గోపి కూడా పురుగులు మందు తాగి ఆత్మ హత్య చేసుకున్నాడు. సునీత మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకొన్నాయి. కుమార్తెలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.



## అభివృద్ధిలో దూసుకుపోతున్న చిల్కానగర్ డివిజన్

- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- 1 కోటి 20 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఎమ్మెల్యే బండారి కార్పోరేటర్ బన్నాల

**జయభేరి, ఉప్పల్ :**

చిల్కానగర్ డివిజన్లో ఇందిరానగర్, సీతారామ కాలనీ, సాయిరాం నగర్ కాలనీ, మరియు రాఘవేంద్ర నగర్ కాలనీలో 1 కోటి 20 లక్షల రూపాయల సిసి రోడ్ల పనుల శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. చిల్కానగర్ డివిజన్లో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని డివిజన్లోని కార్పొరేటర్ గీతా ప్రవీణ్ దశలవారీగా ఒక ప్రణాళిక బద్ధంగా పనులు పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నారని ప్రతినిత్యం ప్రజలతో మమేకమై పనులు చేస్తున్నారని వారిని అభినందించారు అదేవిధంగా డివిజన్లో సుమారు 80% పనులు పూర్తి అయినాయని మిగతా 20 శాతం పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ.. డివిజన్లో కార్పొరేటర్ ఎలక్షన్లో మరియు ఎమ్మెల్యే ఎలక్షన్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతున్నామని డివిజన్ కి పెద్ద ఎత్తున నిధుల కేటాయింపు విషయంలో సహకరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పలు కాలనీల అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యులు మొదలగువారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వరద నీటి ప్రవాహానికి శాశ్వత పరిష్కారం

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**జయభేరి, మల్లాపూర్:**

మల్లాపూర్ డివిజన్ పరిధి, మల్లికార్జున్ నగర్ కాలనీలో వరద నీటి ప్రవాహానికి శాశ్వత పరిష్కారం. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున్ నగర్ కాలనీలో 60 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన వరద నీటి ప్రవాహం కొరకు శాశ్వత పరిష్కారం దిశగా బాక్స్ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి, కాప్రా సర్కిల్ డిఈ రూపా, ఏ ఈ శ్రవంతి, స్థానిక కాలనీ వాసులు పరమేష్ రెడ్డి, మధు, రమేష్, ప్రతాప్ రెడ్డి, అశోక్ రెడ్డి, సోమయ్య, సారంగపని, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి

- సబ్బతి విష్ణుమూర్తి (ఏసీపి) భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే నాగరాజు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దిలీప్ రాజ్



**జయభేరి, భద్రాద్రి కొత్తగూడెం :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలానికి చెందిన పోలీస్ అసిస్టెంట్స్ కమీషనర్ (ACP) సబ్బతి విష్ణుమూర్తి నిన్న గుండెపోటుతో అనారోగ్యానికిలోనై కన్నుమూసిన విషయం చాలా బాధాకరం చింతిస్తూ ఈ సందర్భంగా నేడు ఆయన నివాసానికి విచ్చేసి భౌతిక దేహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు మన్నే బాబు రావు, హన్మకొండ జిల్లా JBM ఛైర్మన్ జున్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, పోలీస్ అధికారులు, విశ్రాంత ఉద్యోగులు పోలీస్ సంఘం వారు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బైకు దొంగ అరెస్టు.. 50 బైకులు స్వాధీనం

**జయభేరి, గుంటూరు :**

కొత్తపేట పోలీసులు అంతర్ జిల్లా బైకుల దొంగను అరెస్టు చేసారు. గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ పల్నాడు జిల్లా, గురజాల మండలం, మాదుగుల గ్రామానికి చెందిన అంతర్ జిల్లా బైకుల దొంగ బొప్పూరి మల్లికార్జున రావు అరెస్ట్ చేసాం. నిందితుడు వద్ద నుండి 50 బైకులు స్వాధీనం చేసుకున్నాం. స్వాధీనం చేసుకున్న బైకులు విలువ రూ.25,00,000/ వుంటుందని అన్నారు. మద్యానికి బానిసై నిందితుడు భార్యకు దూరంగా గుంటూరులో నివాసం వుంటున్నాడు. రైల్వే స్టేషన్ ఏరియాలోని మదత మంచాల లాడ్జిలో పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. 2024 నుండి గుంటూరు, దాచేపల్లి, మాచర్ల, పిడుగురాళ్ల ప్రాంతాల్లో బైక్ దొంగతనాలు చేసాడు. మాయాబజార్ ప్రాంతంలో సోమవారం సాయంత్రం కొత్తపేట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు వద్ద నుండి 15 బైకులు కొనుగోలు చేసిన గురజాలకు చెందిన బైక్ మెకానిక్ రాజశేఖర్, గొర్రెల కాపరి మహేష్ వద్ద నుండి 6 బైకులు, సాతులూరుకి చెందిన బేల్దరు మేస్త్రి నుండి 7 బైకులు స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేశామన్నారు.

# అరుదైన వ్యాధులకు యశోద ఆసుపత్రిలో చికిత్సలు

- డాక్టర్ రంజిత్ కుమార్ కన్సల్టెంట్ ఎండో వాస్క్యులర్స్ సర్జన్



**జయభేరి, దేవరకొండ :**

అరుదైన వ్యాధులకు అతి తక్కువ ఖర్చులతో హైదరాబాద్ మలక్ పెట్ యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్న అధునాతనమైన ట్రామా వాస్క్యులర్ ఆర్థోపెడిక్ ప్లాస్టిక్స్ సర్జరీ సేవలు, క్రిటికల్ కేర్ సమగ్ర పునరస వైద్య సేవలను వినియోగించుకోవాలని డాక్టర్ రంజిత్ కుమార్ అన్నారు, మంగళవారం దేవరకొండలో యాదవ సంఘం భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో ఎక్కడలేని విధంగా యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో అనేక రకములైన చికిత్సలకు అదు నాతనమైన పరికరాలతో అతి తక్కువ ధరలకే సర్జరీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు, ఈ మధ్యకాలంలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడ్డ వాళ్లకు చేతులు కాళ్లకు ప్రధాన రక్తనాళాలు అనుబంధ రక్తనాళాలు తెగిపోతే చాలా ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడుతుంది!

రక్తప్రసన్న ఆగిపోవడం వల్ల అవయాల్లో కండరాలు నరాలు మాంసం తీవ్రంగా దెబ్బతింటాయి, ప్రమాదము జరిగిన ఆరు గంటల్లోపు రోగిని వీలైనంత త్వరగా ఆసుపత్రికి తీసుకు రాగలిగితే శాశ్వతంగా వైకల్యాన్ని, ప్రాణాలను కాపాడవచ్చని ఆయన తెలిపారు, అలాంటి సమయంలో నిపుణులైన మలక్ పేట్ యశోద వైద్య బృందం ఆగ మేఘాల మీద స్పందించి సమస్యను గుర్తించి వీలైనంత త్వరగా ఆపరేషన్ చేసి రోగి ప్రాణాలను కాపాడ కలుగుతారని ఆయన తెలిపారు.

ఇటీవల జూన్ మాసంలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నల్గొండ జిల్లా పెద్ద పీఏ పల్లి మండలం చింతల్ తండా కు చెందిన రామవత్ రమేష్ పదహారేళ్ల యువకుడు రోడ్డు ప్రమాదానికి గురై తన ఎడమచేతి బోను విరిగి రక్తనాళాలు తెగిపోయాయి అతని 6 గంటల తర్వాత ఆలస్యంగా హైదరాబాదులోని మలక్ పేట యశోద ఆసుపత్రికి తీసుకువచ్చారు, ప్రమాదం జరిగిన తర్వాత మొదటి ఆరు గంటల్లో చాలా కీలకమైన కాలమని ఆయన తెలిపారు.

ఈ లోగా రోగిని ఆసుపత్రికి తీసుకురాగలిగితే నష్టాన్ని వీలైనంత నివారించవచ్చని కానీ ఈ కేసులో ఆ కాలం దాటిపోయినది రోగి ఎడమ చేయికి రక్త ప్రసన్న పూర్తిగా ఆగిపోయింది అతని చేతిలో ప్రధాన రక్తనాళంతో పాటు దానికి అనుసంధానమైన ఉన్న మరో రెండు ముఖ్యమైన నాళాలు కూడా తెగిపోయి ఇబ్బంది పడుతున్న రమేష్ ను డాక్టర్ల బృందం సిటీ పెరిఫెరెల్ ఎంజియోగ్రామ్ ద్వారా దానిని వైద్యులు గుర్తించి శాస్త్ర చికిత్స ద్వారా రోగి చేతికి రక్తప్రసరణ రక్త ప్రసరణ జరిగే విధంగా రక్తనాళాలను అతికించి మాంసం పొర ఫ్లాఫ్ భాగం కలిసిపోయే విధంగా దాని మీద అమర్చిన చర్మం గ్రాఫ్ కూడా చక్కగా అతుక్కునే విధంగా శాస్త్ర చికిత్సర నయం చేశారు, తర్వాత చేతిని కాపాడేందుకు బయట నుండి అమర్చిన ఇనుప పరికరాన్ని కూడా తొలగించి ఈ కేసులో నిపులైన యశోద మలక్పేట వైద్య బృందం రోగి చేతిని ప్రాణాన్ని కాపాడగలమని ఆయన తెలిపారు, ఇలాంటి కేసులులో రోగిని కాపాడినప్పుడే డాక్టర్లకు తృప్తినిస్తాయని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ ఎం ఇవి చంద్రమౌళి, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ప్రఫుల్ కిలార్, జనరల్ పిజీషన్ గుత్తా శశిధర్ రెడ్డి, జనరల్ మేనేజర్ శ్రీనివాస్ సిదుర, సీనియర్ మేనేజర్ ఏ వాసు కిరణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా విద్యార్థులకు అభినందనలు

- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**జయభేరి, దేవరకొండ :**



దేవరకొండ పట్టణానికి మరో చారిత్రాత్మక గర్వకారణం దేవరకొండలోని ఆయుష్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా విద్యార్థులు ప్రపంచ స్థాయి ప్రతిభను ప్రదర్శించి గిన్నిస్ వరల్డ్ రికార్డు. ఈ విజయానికి గుర్తుగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మరియు అకాడమీ వ్యవస్థాపకుడు మాస్టర్ టీ. చైతన్య ని స్వయంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేవరకొండ ప్రాంతం నుండి ప్రపంచ రికార్డు స్థాయిలో విజయాలు సాధించడం మనందరికీ గర్వకారణం. ఇలాంటి ప్రతిభావంతులైన విద్యార్థులు, అంకితభావంతో శిక్షణ ఇచ్చిన చైతన్య మాస్టర్ మన పట్టణానికి ఎంతో గౌరవాన్ని తీసుకువచ్చారు అని పేర్కొన్నారు.

**మెడల్స్ ఆవిష్కరణ & బ్రోచర్ విడుదల**

అదే వేడుకలో, 9 నవంబర్ 2025 తేదీన దేవరకొండ పట్టణంలోని వైష్ణవి ఫంక్షన్ హాల్, డిండి రోడ్ లో జరగబోయే ఫస్ట్ నేషనల్ ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ కోసం ప్రత్యేకంగా రూపొందించిన మెడల్స్ ఆవిష్కరణ బ్రోచర్ విడుదల కార్యక్రమంను కూడా ఎమ్మెల్యే బాలు నాయక్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మన పట్టణంలో ఇంత పెద్ద స్థాయిలో జాతీయ ఛాంపియన్షిప్ జరుగటం గొప్ప విషయం. ప్రతి రాష్ట్రం నుంచి ఆల్ స్టైల్ మాస్టర్స్ క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ఛాంపియన్షిప్‌ను విజయవంతం చేయాలని కోరుతున్నాను. ప్రభుత్వం తరఫున నా వంతు సహకారం తప్పక అందిస్తాను అని హామీ ఇచ్చారు.

**గిన్నిస్ రికార్డు సాధించిన ఘనత**

ఈ గిన్నిస్ ప్రోగ్రామ్ వరల్డ్ కరాటే మాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, మాస్టర్ బాల మురుగన్ సమన్వయంతో చెన్నైలోని S.I.V.E.T కాలేజీలో జరిగింది. ఈ కార్యక్రమానికి గిన్నిస్ అధికార ప్రతినిధి శ్రీ రిషి నాథ్ ముఖ్య అతిథిగా హాజరై, ఆయుష్ అకాడమీ వ్యవస్థాపకుడు డైరెక్టర్ మాస్టర్ టీ. చైతన్య కి గిన్నిస్ మెడల్ మరియు అధికారిక సర్టిఫికేట్ అందజేశారు. ఈ వేడుకలో AKS వినోద్ సర్వాగి (డిస్ట్రిక్ట్ గవర్నర్ 2025-2026) మరియు ఎన్.ఎస్. సరవణన్ (ఇమిడియేట్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్) ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొని విద్యార్థులను అభినందించారు.

**ప్రపంచ రికార్డు సాధించిన విద్యార్థులు**

మాస్టర్ టీ. చైతన్య శిక్షణలో ఈ కింది విద్యార్థులు తమ అద్భుతమైన క్రమశిక్షణ, అంకితభావం మరియు శ్రమతో గిన్నిస్ రికార్డు సాధించారు. పున్న శ్రీజన్ మాకం అఖిల్ తుటిక జయ సాయి కార్తిక్ వారి తల్లిదండ్రులు పున్న కిరణ్ కుమార్ ,పున్న నాగ భవాని, తుటిక కుమార్ , తుటిక సిరి, మాకం రాజు , మాకం జ్యోతి తమ పిల్లలు ప్రపంచ రికార్డు సాధించినందుకు గర్వం వ్యక్తం చేస్తూ, మాస్టర్ చైతన్య కి తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

**దేశవ్యాప్తంగా గౌరవం తెచ్చిన ఆయుష్ అకాడమీ**

ఈ అద్భుత విజయంతో ఆయుష్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా కేవలం తెలంగాణలోనే కాకుండా దేశవ్యాప్తంగా గౌరవనీయ స్థానం సంపాదించింది. మాస్టర్ టీ. చైతన్య కృషి, విద్యార్థుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారమే ఈ మహత్తర విజయానికి పునాది అయిందని అందరూ ప్రశంసిస్తున్నారు.

**ఆయుష్ అకాడమీకి అభినందనలు**

ఈ చారిత్రాత్మక గిన్నిస్ వరల్డ్ రికార్డు దేవరకొండ పట్టణాన్ని అంతర్జాతీయ స్థాయిలో ప్రాచుర్యంలోకి తెచ్చింది. మాస్టర్ టీ. చైతన్య, ఆయన బృందం, ప్రపంచ రికార్డు సాధించిన విద్యార్థులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ దేవరకొండ గర్వించదగ్గ క్షణం ఇది అని స్థానిక ప్రజలు తెలిపారు.

## సుప్రీమ్ కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై మతోన్మాదుల దాడిని ఖండించండి

- ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం పవన్ చౌహాన్

**జయభేరి, షాద్ నగర్, అక్టోబర్ 07 :**




భారత రాజ్యాంగాన్ని కాపాడే ప్రతి పౌరుడి మనసును కలచివేస్తున్న పరిణామం ఇది. సుప్రీమ్ కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై జరిగిన దాడిని ఖండించలని, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై ఆర్ ఎస్ ఎస్ ముసుగులో ఉన్న అరాచక న్యాయవాది రాకేష్ కిషోర్ తన బూటు విసిరి దాడికి పాల్పడినాడని ఇది ఆర్ఎస్ఎస్ పథకం ప్రకారం చేసిన దాడి అని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సమితి ఈ దాడిని తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాయకుడు పవన్ చౌహాన్ మాట్లాడుతూ; జస్టిస్ గవాయ్ పైన చేసిన దాడి కేవలం ఆయనపైనే కాదు! భారత దేశపు రాజ్యాంగం, స్వతంత్ర న్యాయ వ్యవస్థ, ప్రజాస్వామ్య విలువలపైన దాడి అని అన్నారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపర్చే ఈ ధోరణి, న్యాయవ్యవస్థ స్వతంత్రతకు తీవ్రమైన ప్రమాదం.జస్టిస్ గవాయ్ ఎల్లప్పుడూ రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టే విధంగా తీర్పులు ఇచ్చారు. ఆయనపై జరుగుతున్న ఈ దుష్ప్రచారం, సమాజన్నీ వ్యవస్థను ప్రతినిధులను భయపెట్టే ప్రయత్నం, న్యాయ వ్యవస్థను రాజకీయ ఒత్తిళ్లకు లోను చేయించే కుట్రగా మేము భావిస్తున్నాము తక్షణమే సుప్రీంకోర్టు న్యాయవాది రాకేష్ కిషోర్ పై చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దాడికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పూర్తి బాధ్యత వహించాలన్నారు. దేశ ప్రజల మెదడులో విద్వేషాలను నింపుతున్న ఆర్ఎస్ఎస్ విషసంస్కృతి వల్లే ఈ భౌతిక దాడులు జరుగుతున్నాయని అన్నారు. ఈ ఘటనను దేశంలోని ప్రజలందరూ ముక్త కంఠంతో ఖండించాలని పేర్కొన్నారు.



## ఓటర్ లిస్ట్ లో మీ పేరు లేదా...

- అయితే ఇలా చేయండి

**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 7:**

తెలంగాణ రాష్ట్ర రాజధానిలో కీలకమైన జూబ్లీహిల్స్ శాసనసభ స్థానానికి సంబంధించిన ఉపఎన్నికల సందడి మొదలైంది. కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసిన వెంటనే.. హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తున్న జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ స్పందించారు. ఈ ప్రకటన కారణంగా హైదరాబాద్ జిల్లా పరిధిలో తక్షణమే ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చినట్లు ఆయన మీడియాకు తెలియజేశారు.జిల్లా యంత్రాంగం యుద్ధప్రాతిపదికన ఉపఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షిస్తోంది. నవంబర్ 11వ తేదీ రోజున పోలింగ్ ప్రక్రియ జరుగుతుందని, ఆ తర్వాత నవంబర్ 14న కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో ఓట్ల లెక్కింపు (కౌంటింగ్) చేపడతామని అధికారులు వివరించారు. ఈ ప్రాంతంలో దాదాపు 4 లక్షల మంది ఓటర్లు ఉన్నారని, వారి ఓటు హక్కు వినియోగించుకోవడానికి వీలుగా 139 ప్రాంతాలలో మొత్తం 407 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు.నియమావళి అమలు నేపథ్యంలో.. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన అన్ని రకాల పోస్టర్లు, బ్యానర్లు, గోడ రాతలు వంటి వాటిని వెంటనే తొలగింపు చర్యలు చేపడతామని కర్ణన్ తెలియజేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా స్థలాలపై ఎలాంటి రాజకీయ ప్రకటనలు కనిపించకూడదని ఆదేశించారు.ఈ ఎన్నికల నియమావళిని ఏ రాజకీయ పక్షం, నాయకుడు లేదా కార్యకర్త ఉల్లంఘించినా.. వారిపై పార్టీలకు అతీతంగా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని.. తక్షణమే కేసులు నమోదు అవుతాయని కమిషనర్ హెచ్చరిక జారీ చేశారు. ముఖ్యంగా.. ఉపఎన్నిక జరగనున్న ఈ ప్రాంతంలో కొత్తగా ఓటు నమోదు చేసుకునే అవకాశం ఇంకా పది రోజులు మాత్రమే ఉందని.. అర్హులైన పౌరులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇప్పటికే మీరు దరఖాస్తు చేసుకుంటే.. మీ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో అధికారిక వెబ్ సైట్ కు వెళ్లి తెలుసుకోవాల్సి ఉంటుంది. ఒక వేల మీ పేరు లేకపోతే.. దరఖాస్తు చేసుకునేందుకు మరో అవకాశం కల్పించారు.

## 10 కోట్లు ఎగ్గొట్టిన వడ్డీ వ్యాపారి ఇంటి పై బాధితుల దాడి

**జయభేరి, నల్గొండ:**

నల్గొండ జిల్లా పెద్ద అడిశర్లపల్లి మండలంలోని పడమటి తండాలో ఇటీవల అధికవడ్డీల ఆశ చూపి భాదితులకు మొండిచేయి చూపించి 10 కోట్ల మేర ఎగ్గొట్టి తిరుగుతున్న బాలాజీ నాయక్ అనే వడ్డీ వ్యాపారి ఇంటి పై బాధితులు దాడికి దిగారు. ఫర్నీచర్ ధ్వంసం చేసి తగలబెట్టారు. బాలాజీ నాయక్ ఐపీ పెట్టి కోర్టుకు పోయి 300 మందికి డబ్బులు ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. మంగళవారం ఉదయం పెద్ద ఎత్తున బాధితులు తరలి వచ్చి బాలాజీ నాయక్ ఇంటిపై దాడి చేసారు.



# మోహన్ బాబుకు భారీ షాక్..
## యూనివర్సిటీకి భారీ జరిమానా


మోహన్‌బాబు యూనివర్సిటీకి భారీగా జరిమానా పడింది. విద్యార్థుల నుంచి ఎక్కువ ఫీజులు వసూలు చేయడంతో పాటు ఆదాయాన్ని వెల్లడించకపోవడం విద్యార్థుల హాజరు నిర్వహణలో అవకతవకలు, ఒరిజినల్ సర్టిఫికెట్లను నిలిపివేయడం వంటి ఆరోపణల నేపథ్యంలో ఉన్నత విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ రూ.15 లక్షల జరిమానా విధించింది. దీంతో ఆ మొత్తాన్ని యూనివర్సిటీ చెల్లించింది. 2022, 23 నుంచి గత ఏడాది సెప్టెంబర్ 30 వరకు విద్యార్థుల నుంచి అదనంగా వసూలు చేసిన రూ.26,17,52,872 కూడా తిరిగి చెల్లించాలని కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఆ మొత్తాన్ని విద్యార్థులకు రూ.15 రోజుల్లో చెల్లించాలని ఆదేశించింది. ఆ యూని వర్సిటీ అనుమతి గుర్తింపును ఉపసంహరించాలని ప్రభుత్వానికి, యూజీసీ, ఏఐసీటీఈ, పీసీఐ, ఐసీఆర్, ఎన్‌సీహెచ్‌పీ, హెల్త్ కేర్ ప్రొఫెషన్స్ కౌన్సెల్‌కు కమిషన్ సిఫారసు చేసింది.

# మ్యాడ్ 3 షూటింగ్ షురూ..
## ఆసక్తికర విషయం చెప్పిన విష్ణు ఓయ్



సంగీత్ శోభన్, నార్నే నితిన్, రామ్ నితిన్, అనంతికా సనిల్‌కుమార్, గోపికా ఉద్యన్ కాంబోలో వచ్చిన యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్ మ్యాడ్ (Mad). కల్యాణ్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీ ట్రేడ్ పండితుల అంచనాలకు మించి బాక్సాపీస్‌ను షేక్ చేసింది.
సంగీత్ శోభన్, నార్నే నితిన్, రామ్ నితిన్ కాంబోలో వచ్చిన యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్ మ్యాడ్. కల్యాణ్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీ డెబ్యూ యాక్టర్లతో ప్రేక్షకుల ముందుకొచ్చి బాక్సాఫీస్ వద్ద నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది. ఈ మూవీలో శ్రీగౌరి ప్రియా రెడ్డి, అనంతికా సనిల్‌కుమార్, గోపికా ఉద్యన్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించారు. కామెడీ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ మూవీ ట్రేడ్ పండితుల అంచనాలకు మించి బాక్సాపీస్‌ను షేక్ చేసింది.

# ఆ కోరిక తీరింది..




ఊహలు గుసగుసలాడే సినిమతో తెలుగు తెరకు పరిచయమైన నటి రాశీ ఖన్నా అందం, అభినయంతో టాలీవుడ్ లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. "జై లవ్ కుశ", "వెంకీ మామ", "ప్రతి రోజు పండగే" వంటి సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. తెలుగుతో పాటు అటు తమిళ్, మలయాళంలోనూ పలు సినిమాలతో అలరించిన రాశీ.. ఇప్పుడు బాలీవుడ్ లోనూ బిజీ అయ్యింది. ఇటీవలే సిద్దార్థ్ మల్హోత్రా సరసన యోధా, ది సబర్మతి రిపోర్ట్ సినిమాలతో బ్యాక్ టూ బ్యాక్ హిట్స్ అందుకుంది. ప్రస్తుతం తెలుగులో సిద్ధూ జొన్నలగడ్డ సరసన తెలుసు కదా, పవన్ కళ్యాన్ ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలు చేస్తోంది. ఉస్తాద్ భగత్ సింగ్ లో శ్రీలీలతో పాటు రాశీ కూడా ప్రధాన పాత్రలో కనిపించనుంది. ఇటీవలే రాశీ పాత్రకు సంబంధించిన చిత్రీకరణ కూడా పూర్తైనట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇదిలా ఉంటే.. ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రాశీ 'ఉస్తాద్ భగత్ సింగ్' లో పవన్ కళ్యాణ్ తో కలిసి నటించడంపై తన అభిప్రాయాన్ని పంచుకుంది. ఎట్టకేలకు పవన్ కళ్యాణ్ తో నటించాలనే తన కోరిక నెరవేరింది అంటూ ఎమోషనల్ కామెంట్స్ చేసింది. రాశీ మాట్లాడుతూ.. ఫస్ట్ ఈ సినిమాను పవన్ కళ్యాణ్ కోసం మాత్రమే చేశాను. డైరెక్టర్ హరీష్ నాకు కాల్ చేసినప్పుడు స్క్రిప్ట్ కూడా చూడలేదు.. కేవలం పవన్ కళ్యాణ్ నటిస్తున్నారని తెలుసుకొని వెంటనే ఒకే చెప్పాను అని తెలిపింది. చాలా మందికి పవన్ కళ్యాణ్ తో నటించాలానే కోరిక ఉంటుంది. నాకు కూడా పవన్ కళ్యాణ్ తో నటించాలనే కోరిక ఈ సినిమా ద్వారా తీరింది అంటూ చెప్పుకొచ్చింది రాశీ.

# కవ్విస్తోన్న హీరోయిన్..



బుల్లితెరపై
గుప్పెడంత మనసు సీరియల్ కు
ఏ రేంజ్ ఫాలోయింగ్ ఉండేదో చెప్పక్కర్లేదు.
సంవత్సరాలపాటు స్మాల్ స్క్రీన్ పై అత్యధిక టీఆర్పీ రేటింగ్ ఉన్న సీరియల్. ఇందులో జగతి మేడమ్ పాత్రకు ఫ్యామిలీ అడియన్స్ వీరాభిమానులు అన్న సంగతి తెలిసిందే. జగతి మేడమ్.. తన స్టూడెంట్ భవిష్యత్తు కోసం పోరాటం చేసే లెక్చరర్ గా.. కొడుకు ప్రేమ కోసం ఆరాటపడే తల్లి పాత్రలో అద్భుతమైన నటనతో కట్టిపడేసింది. ఈ పాత్రలు చీరకట్టులో ఎంతో హుందాతనంగా, పద్దతిగా కనిపించి జనాలకు దగ్గరైంది. ఆ తర్వాత సీరియల్ నుంచి తప్పుకున్న జ్యోతిరాయ్.. ఇప్పుడు వరుసగా సినిమాలు, వెబ్ సిరీస్ చేస్తుంది. మరోవైపు సోషల్ మీడియాలో ఈ అమ్మడు చేసే రచ్చ గురించి చెప్పక్కర్లేదు. చిన్న చిన్న దుస్తులు ధరించి గ్లామర్ ఫోటోషూట్ చేస్తుంది. నిత్యం ఏదోక పోస్ట్ చేస్తూ నెట్టింట అరాచకం సృష్టిస్తుంది. తాజాగా జ్యోతిరాయ్ షేర్ చేసిన ఫోటోస్ ఇప్పుడు నెట్టింట తెగ వైరలవుతున్నాయి. గుప్పెడంత మనసు సీరియల్ కంటే ముందు కన్యాదానం అనే సీరియల్ చేసింది. కానీ ఇది అంతగా సక్సెస్ కాలేదు. కన్నడలో 15కు పైగా సీరియల్స్ చేసింది. ప్రస్తుతం 40 ఏళ్ల వయసులో 25 ఏళ్ల అమ్మాయిల ఫిట్నెస్ మెయింటైన్ చేస్తూ.. యాక్షన్ రొమాంటిక్ డ్రామాలతో అడియన్స్ ముందుకు వస్తుంది. ఈ అమ్మడు ప్రస్తుతం కిల్లర్ మూవీతో హీరోయిన్ గా తెరంగేట్రం చేస్తుంది.

# ప్రచార కార్యక్రమాలలో జోరు పెంచిన 'మాస్ జాతర' చిత్ర బృందం



'మాస్ జాతర'లో నేను పోషించిన ఆర్‌పిఎఫ్ అధికారి పాత్ర చాలా ప్రత్యేకమైనది: మాస్ మహారాజా రవితేజ మాస్ మహారాజా రవితేజ అభిమానులతో పాటు, తెలుగు సినీ ప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'మాస్ జతర'. రవితేజ, శ్రీలీల జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హాస్యం, భావోద్వేగాలు మరియు మాస్ అంశాలతో నిండిన వినోదభరితమైన కుటుంబ చిత్రంగా రూపుదిద్దుకుంటున్న 'మాస్ జతర' సినిమా, భారీ అంచనాల నడుమ అక్టోబర్ 31న థియేటర్లలో అడుగుపెట్టనుంది. ఇప్పటికే విడుదలైన టీజర్, రెండు పాటలకు విశేషస్పందన లభించింది. విడుదల తేదీ సమీపిస్తుండటంతో చిత్ర బృందం ప్రచార కార్యక్రమాల్లో జోరు పెంచింది. ఈ క్రమంలోనే తాజాగా సుమతో కలిసి ఒక ఉల్లాసమైన మరియు వినోదాత్మక సంభాషణలో చిత్ర బృందం పాల్గొంది. 'మాస్ జతర' సినిమా ఎంత ప్రత్యేకమైనదో తెలిపేలా వీరి సంభాషణ సాగింది. రవితేజ ఈ సినిమాలో తాను పోషించిన ఆర్‌పిఎఫ్(రైల్వే పోలీస్ ఫోర్స్) అధికారి పాత్ర గురించి మాట్లాడుతూ, ఇది తన సినీ ప్రయాణంలో సరికొత్త మరియు ప్రత్యేకమైన పాత్ర అని అభివర్ణించారు. అలాగే చిత్ర దర్శకుడు భాను భోగవరపు, సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియోపై ప్రశంసలు కురిపించారు. భాను ప్రతిభావంతుడని, చిత్రీకరణ సమయంలో కూడా సన్నివేశాన్ని ఇంకా మెరుగ్గా మలచడానికి ప్రయత్నిస్తుంటాడని, చాలా వేగంగా మార్పులు చేయగలడని కొనియాడారు. భీమ్స్ ఎంతో కృషి చేసి, ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందించాడని అన్నారు. ఇక మాస్ జాతర సినిమా గురించి మాట్లాడుతూ.. వినోదం, మాస్ అంశాలతో పాటు హృదయపూర్వక కుటుంబ భావోద్వేగాలతో నిండి ఉంటుందని తెలిపారు. రవితేజతో కలిసి నటించడం చాలా ఆనందకరమైన అనుభవమని శ్రీలీల అన్నారు. రవితేజతో కలిసి పనిచేయడం చాలా సులభంగా ఉంటుందని, అత్యంత ఆహ్లాదకరమైన సహనటులలో ఆయన ఒకరని శ్రీలీల తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. మాస్ జతారలో తాను సైన్స్ టీచర్‌గా, శ్రీకాకుళం యాసలో మాట్లాడే ఉల్లాసభరితమైన పల్లెటూరి అమ్మాయిగా కనిపిస్తానని ఆమె వెల్లడించారు. తన మునుపటి పాత్రలకు పూర్తి భిన్నంగా ఇది ఉంటుంది. స్క్రిప్ట్ చదివినప్పుడే తాను నవ్వుకున్నానని, ఇక సెట్ లో దానిని ప్రదర్శించే సమయంలో ఆ నవ్వులు రెట్టింపు అయ్యాయని శ్రీలీల పేర్కొన్నారు. రవితేజ అంకితభావం గురించి మాట్లాడుతూ.. గాయంతో బాధపడుతున్నప్పటికీ, ఆయన ఆసుపత్రికి వెళ్లే ముందు 'తూ మేరా లవర్' పాటను పూర్తి చేసి, తన నిబద్ధతను చాటుకున్నారని శ్రీలీల కొనియాడారు. గతంలో సామజవరగమన, వాల్తేరు వీరయ్య చిత్రాలకు రచయితగా పని చేసిన దర్శకుడు భాను, హాస్యాన్ని రాయడం, దానిని సహజంగా కథలో మిళితం చేయడంలో తన బలం ఉందని తెలిపారు. మొదటి రోజు షూటింగ్‌ను సులభంగా పూర్తి చేసి, ప్రారంభం నుండే తనలో ఆత్మవిశ్వాసం పెరిగేలా సహాయ పడినందుకు రవితేజకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. టైటిల్ ఆలోచన రవితేజ నుండే వచ్చిందని, దానికి "మనదే ఇదంతా" అనే ఆకర్షణీయమైన ట్యాగ్‌లైన్‌ను జోడించినట్లు భాను వెల్లడించారు. ప్రముఖ నటుడు రాజేంద్ర ప్రసాద్ వినోదభరితమైన పాత్రలో కనిపిస్తారని కూడా ఆయన పేర్కొన్నారు. "ఓలే ఓలే" పాట చుట్టూ ఇటీవల జరిగిన చర్చలను ఉద్దేశించి దర్శకుడు భాను మాట్లాడుతూ.. సాహిత్యాన్ని తప్పుగా అర్థం చేసుకున్నారని, పాట యొక్క రెండవ భాగం పూర్తిగా భిన్నమైన, పాజిటివ్ వైబ్‌ను కలిగి ఉందని స్పష్టం చేశారు. మాస్ అంశాలు, హాస్యం, హృదయాన్ని తాకే భావోద్వేగాల మేళవింపుతో 'మాస్ జాతర' చిత్రం అన్ని వయసుల ప్రేక్షకులను అలరించడానికి అక్టోబర్ 31న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదలవుతోంది.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889**. **PRGI No: TGTEL/25/A0314**. email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**